కుప్పకూలిన నేవీ మిగ్ విమానం
సురక్షితంగా బయటపడ్డ ఇద్దరు పైలట్లు

పనాజీ: ఇండియన్ నేవీ మిగ్ 29 కె శిక్షణ విమానం గోవాలో కుప్పకూలింది. శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదం నుంచి ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారు. ఈమేరకు గోవా నేవీ ఫ్లాగ్ ఆఫీసర్, రియర్ అడ్మిరల్ ఫిలిపోస్ జార్జి పైనుమూటిల్ చెప్పారు. రోజువారీ శిక్షణలో భాగంగా మిగ్ శిక్షణ ఇస్తున్నప్పుడు ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. గోవాకు 15 కిమీ దూరంలో వెర్నా గ్రామం శివారులో ఒక రాతి నేలను విమానం ఢీకొన్నదని గ్రామస్థుడు ఒకరు చెప్పారు. విమానం శిధిలాలు ఒక కిలోమీటర్ దూరంలో ఎగిరిపడ్డాయి. గోవాలోని డబోలిమ్‌కు దగ్గరలో ఐఎన్ఎస్ హంసకు ఈ విమానం అనుసంధానం అయి ఉంది. రెండుసీట్లున్న ఈ విమానం మధ్యాహ్నం దబోలిమ్‌లో టేకాఫ్ అయినప్పుడు పక్షుల గుంపు అడ్డుపడడంతో వాటిని తప్పించుకుని వెళ్తుండగా, ఎడమవైపు ఇంజిన్‌లో పొగలు వచ్చాయి, కుడివైపు ఇంజిన్‌లో మంటలు లేచాయి. తక్కువ ఎత్తులో ఈ ఆటంకం ఏర్పడడంతో పైలట్ సమయస్ఫూర్తితో జనంలేని ఏరియా వైపు విమానం మళ్లించాడని రక్షణ విభాగం వివరించింది.. పైలట్లు కెప్టెన్ ఎం.షియోఖంద్, లెఫ్టినెంట్ కేదర్ దీపక్ యాదవ్ సురక్షితంగా బయట పడ్డారని నేవీ అధికార ప్రతినిధి ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ బిగ్ రీడ్ పోటీకి భారతీయ విద్యార్థులు

న్యూఢిల్లీ : ఆక్స్‌ఫర్డ్ బిగ్ రీడ్ ఆసియా పోటీకి భారతీయ విద్యార్థులు ఐదుగురు ఎంపికయ్యారు. ప్రయిమరీ, సెకండరీ విద్యార్థులకు ఏటేటా చదవడం, రాయడంలో పోటీ నిర్వహిస్తుంటారు. ఇందులో భారతీయులు ఐదుగురు, చైనా నుంచి ఇద్దరు, పాకిస్థాన్, మలేసియా నుంచి చెరో ఒకరు వంతున ఎంపికయ్యారు. బిఆర్ నిమేషా(మధురై),అనన్యషియోరే, సారాసేన్, నెహా చాజెడ్, సామా ఎస్. జహంగీర్‌ధర్ (వీరందరిదీ నాగపూరే) ఎంపికయ్యారని ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్ ఒక ప్రకటనలో తెలిపింది. పోటీకి చైనా, మలేసియా, పాకిస్థాన్, భారత్ స్కూళ్ల నుంచి 6000 దరఖాస్తులు రాగా, భారత్‌లోని 20 స్కూళ్ల నుంచి 300 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. ఐపాడ్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్ పుస్తకాల దొంతు, నగదు అవార్డు విజేతలకు అందజేస్తారు. వారి విజ్ఞాన, సృజనాత్మకతకు ఇటువంటి పోటీల ద్వారా ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్ ఎంతోదోహదం చేస్తున్నట్టు తెలిపారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
...the name you can BANK upon
ఎస్ఎండీ శాఖ, సర్కిల్ ఆఫీస్, సయూద్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్-500004. ఫోన్: 040-23210745.
ఇ-మెయిల్ : cohydsamd@pnb.co.in
బహిరంగ ప్రకటన
డి. హేమంత్ కుమార్ తండ్రి డి. భాస్కర్ రావు రుణ ఖాతాకు సంబంధించి మన తెలంగాణ & బిజినెస్ స్టాండర్డ్ వార్త పత్రికలలో 26.10.2019న ప్రచురించబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటనను పరిశీలిస్తూ 18.11.2019న నిర్దేశించబడిన వేలం పరిపాలన కారణముల వలన రద్దు చేయబడినదని గమనించవలసినదిగా కోరడమైనది.
తేది : 16.11.2019, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : హైదరాబాద్ పంజాబ్ నేషనల్ బ్యాంక్

పృథ్వి అస్సెట్ రికన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ కార్యాలయము: డోర్ నం. 1-55, రాజ ప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-1, మసీద్ బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-500 084. టెలిఫోన్: 040-41413333, ఫ్యాక్స్: 040-41413301. ఇ-మెయిల్: co@paras.org.in, వెబ్‌సైట్: www.paras.org.in
విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) యొక్క నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన ఆస్తిని తనఖా/కుదవ పెట్టిన స్థిరాస్తిని మెసర్స్ పృథ్వి అస్సెట్ రికన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని మెసర్స్ సుమా రిఫైనరీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు దాని హామీదారులు శ్రీ ఉప్పులూరి వెంకట సత్యనారాయణ మరియు శ్రీమతి ఉప్పులూరి వీర వెంకట కాశీ నాగకుమారి నుండి PARAS (అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది: 27.09.2017 ప్రకారం ఆంధ్రాబ్యాంక్ నుండి మెసర్స్ సుమా రిఫైనరీస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క బకాయిని PARAS పొందినారు)కు రావలసిన బకాయి 31.10.2019 నాటికి రూ. 8,58,94,328/- మరియు తదుపరి వడ్డీతో వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని 'ఎక్కడ ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే' ప్రాతిపదికన తేది: 18.01.2020న అమ్మటకు నిర్ణయించడమైనది. సదరు ఆస్తి యొక్క రిజర్వు ధర మరియు దరావత్తు సొమ్ము ఈ క్రింద తెలియజేడమైనది.

ఐటం నెం.	అస్తి వివరణ	
1.	రిజర్వు ధర: రూ. 40,00,000/-	ధరావత్తు: రూ. 4,00,000/-

శ్రీమతి యు.వి.వి. కాశీ నాగకుమారికి చెందియుండి రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం మరియు మున్సిపాలిటీ, గుట్టల బేగంపేట గ్రామం, కళ్యి ఆర్కేడ్‌గా పిలువబడే భవనములోని 1090 చ.అ.ల (కామన్ ఏరియాలతో సహా) విస్తీర్ణము గల కట్టబడి ప్రదేశముతో పాటు 15 చ.గ.ల భూమి అవిభాజ్యవాటాతో పాటు సర్వే నెం. 60లోని ప్లాట్ నెం. 10లో ఇ.నెం. 1-98/90/27/1 గల 4వ అంతస్తులో ఫ్లాట్ నెం. 404 యావదాస్తి.
అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కోసం PARAS వెబ్‌సైట్ (www.paras.org.in)లోని ఏర్పాటు చేసిన లింకును రెఫర్ చేయండి.
తేది: 14.11.2019 (జి. మల్లయ్య)
ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి & వైస్ ప్రెసిడెంట్

GAYATRI
గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్: బి-1, 6-3-1090, టి.ఎస్.ఆర్. టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ, ఇండియా.
టెలిఫోన్: +91 4023310330/23314284/23314296, ఫ్యాక్స్: +91 4023398435
ఇ-మెయిల్: cs@gayatri.co.in వెబ్‌సైట్: www.gayatri.co.in
CIN: L99999TG1989PLC057289
ప్రకటన
కంపెనీ యొక్క అసాధారణ సాధారణ సమావేశం హైదరాబాద్-500004, పి.బి.14, రెడ్ హిల్స్, 11-6-841, ఫెడరేషన్ హౌస్, ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, కెఎల్ఎన్ ప్రసాద్ ఆడిటోరియం వద్ద 10 డిసెంబర్, 2019న మంగళవారము ఉ. 11.30 గం॥లకు నిర్వహించబడునని తెలియజేయడమైనది.
కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) రూల్స్, 2014లోని రూల్ 18తో చదవబడు కంపెనీల చట్టము 2013 యొక్క సెక్షన్ 101లోని నిబంధనలకు అనుగుణంగా ఇజిఎం యొక్క ప్రకటన కంపెనీల వద్ద నమోదైన ఇ-మెయిల్ ఐడిలు కలిగిన సభ్యులకు లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్ (ల)కు ఎలక్ట్రానిక్ విధానము ద్వారా పంపబడినది. నోటీసు యొక్క భౌతిక కాపీ ఇతర సభ్యులందరికి అనుమతించబడే విధానము ద్వారా వారి నమోదిత చిరునామాలకు పంపబడినది.
ఇజిఎం ప్రకటన కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.gayatri.co.in మరియు కార్వీ వెబ్‌సైట్: https://evoting.karvy.com నుండి పొందవచ్చును. ఇజిఎం ప్రకటన యొక్క భౌతిక కాపీలను సేకరించాలనుకునే వాటాదారులు హైదరాబాద్-500082, సోమాజిగూడ, రాజ్‌భవన్ రోడ్, 6-3-1090, టిఎస్ఆర్ టవర్స్, బి1, సమ్మతి అధికారికి రాయవచ్చును లేదా cs@gayatri.co.in లేదా einward.ris@karvy.comకు ఇ-మెయిల్ పంపవచ్చును.
ఎస్ఇబిఐ (జాబితా బాధ్యతలు మరియు బహిర్గత అవసరాలు) రెగ్యులేషన్స్, 2015లోని కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) రూల్స్ 2014, రెగ్యులేషన్స్ 44(1) & 44(2) లోని రూల్ 20తో చదవబడు కంపెనీల చట్టము 2013 యొక్క సెక్షన్ 108 నిబంధనలకు అనుగుణంగా గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ వారు ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా అసాధారణ సాధారణ సమావేశము (ఇజిఎం) వద్ద ఓటు వేయుటకు వారి హక్కు వినియోగించుటకు సభ్యులకు సదుపాయాలను ఏర్పాటు చేశారని సభ్యులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు వాణిజ్యం కార్వీ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు కార్వీ కంప్యూటర్‌షేర్ ప్రైవేట్ లిమిటెడ్‌గా పిలువబడేది) ద్వారా ఏర్పాటు చేసిన రిమోట్ ఇ-ఓటింగ్ సర్వీసెస్ ద్వారా బదిలీ చేయవచ్చును. రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సూచనలు ఇజిఎం ప్రకటనలు ఇవ్వబడినది. చట్టము మరియు రూల్స్‌కు అవసరమైన విధంగా వివరాలు దిగువ తెలుపబడినవి.
1. ఎలక్ట్రానిక్ ఓటింగ్ ద్వారా ఓట్లు వేయడానికి అర్హతను నిర్ణయించడానికి ఖరారైన తేది బుధవారం 04 డిసెంబర్, 2019. రిమోట్ ఇ-ఓటింగ్ భౌతిక రూపములో లేదా డిమెటీరియలైజ్డ్‌లో వాటాలు ఉన్న వాటాదారులందరికి మూడు (3) రోజుల వరకు తెరువబడును, 07 డిసెంబర్, 2019న శనివారము ఉ. 9.00 గం॥లకు ప్రారంభమై 09 డిసెంబర్, 2019న సోమవారం సా. 5.00 గం॥లకు ముగియబడును. రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ ఓటు వేసేందుకు కార్వీ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నిలిపి వేయబడుతుంది. అందువలన సభ్యులు సదరు తేదీ మరియు సమయం దాటిన తరువాత ఎలక్ట్రానికల్ ప్రకారంగా ఓటు వేయడానికి అనుమతించబడదు.
2. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓట్లను వేయని సభ్యులకు ఇజిఎం వద్ద వారి ఓటింగ్ హక్కులను వినియోగించుకొనెదరు. కంపెనీ ఇందుకు సంబంధించి ఇజిఎం ప్రదేశం వద్ద బ్యాలెట్ పేపర్స్ యొక్క ఏర్పాట్లు చేసెను.
3. సభ్యుడు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయడానికి అతని హక్కును వినియోగించుకున్న తరువాత కూడా సమావేశములో పాల్గొనవచ్చును, కాని సమావేశములో మళ్ళీ ఓటు వేయడానికి అనుమతించబడరు.
4. ఖరారైన తేదీ నాటికి డిపాజిటరీలచే నిర్వహించబడుతున్న లబ్దిదారుల యజమానుల యొక్క రిజిస్టర్లో లేదా సభ్యుల రిజిస్టర్లో పేరు నమోదైన వ్యక్తి బ్యాలెట్ పేపర్ల ద్వారా సమావేశము ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఓటింగ్ సదుపాయాన్ని వినియోగించుకొనుటకు అర్హులు. ఖరారు తేదీ నాటికి షేర్లు ఉన్న మరియు ప్రకటన వెలువడిన తరువాత కంపెనీ యొక్క వాటాదారు అయిన మరియు షేర్లు కలిగిన వ్యక్తి ఎలక్ట్రానిక్ నోటీసు ద్వారా పంపబడిన ఇ-మెయిల్‌లో తెలిపిన లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగిస్తూ రిమోట్ ఇ-ఓటింగ్ చేయవచ్చును. అయితే సదరు వాటాదారు రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు కార్వీ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద ఇంతకుముందే నమోదైనట్లయితే ప్రస్తుతమున్న యూజర్‌ఐడి మరియు పాస్‌వర్డ్‌ను మీ ఓటు వేయుటకు ఉపయోగించవచ్చును.
5. కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు సరసమైన మరియు పారదర్శక పద్ధతిలో ఇ-ఓటింగ్ మరియు బ్యాలెట్ పద్ధతిని నిర్వర్తించేందుకు పర్యవేక్షకుడిగా శ్రీ వై. కోటేశ్వరరావ్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీను నియమించారు.
రిమోట్ ఇ-ఓటింగ్ విధానానికి సంబంధించి ఫిర్యాదులు లేదా ప్రశ్నల విషయంలో వాటాదారుల కొరకు తరచుగా అడిగే ప్రశ్నలు (ఎఫ్ఏక్యూలు)లను వాటాదారులు రెఫర్ చేయవచ్చును మరియు వాటాదారుల కొరకు రిమోట్ ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ https://evoting.karvy.com యొక్క డౌన్‌లోడ్ సెక్షన్‌లో లభ్యమగును మరియు శ్రీ కె. ఆనందన్, కార్వీ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్, కార్వీ సెలీనియమ్ టవర్ నం. బి, ప్లాట్ నం. 31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్-500032, ఇ-మెయిల్: einward.ris@karvy.com, టెలిఫోన్: 040-67162222 లేదా 1800-3454-001 (టోల్ ఫ్రీ)పై సంప్రదించవచ్చును లేదా శ్రీమతి ఐ.వి. లక్ష్మి, కంపెనీ సెక్రటరీ సహిత సమ్మతి అధికారి, గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్, 6-3-1090, టిఎస్ఆర్ టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082 వద్ద సంప్రదించవచ్చును లేదా cs@gayatri.co.in వద్ద మాకు ఇ-మెయిల్ చేయవచ్చును. టెలిఫోన్: 040-23314284.
బ్యాలెట్ ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్/ఓటింగ్ ఫలితాలు కంపెనీ యొక్క ఇజిఎం తరువాత ప్రకటించబడును. పర్యవేక్షకుడి నివేదికతో పాటు ప్రకటించబడిన ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్ www.gayatri.co.inలో ఉంచబడును మరియు కంపెనీ జాబితా చేయబడిన చోట స్టాక్ ఎక్ఛేంజ్‌లకు తెలియజేయబడును.
బోర్డు ఉత్తర్వు ద్వారా
గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ తరఫున
సం/-
తేది: 16.11.2019 (సిఎస్ ఐ.వి. లక్ష్మి)
ప్రదేశం: హైదరాబాద్ కంపెనీ సెక్రటరీ మరియు సమ్మతి అధికారి

ఫిబ్రవరిలో బుద్ధవనం ప్రాజెక్టు ప్రారంభం

- బుద్ధునికి సమకాలికంగా ఇక్కడ బౌద్ధం వ్యాపించింది
- బుద్ధుని బోధనలు ఎల్లప్పుడూ ప్రజలను ప్రభావితం చేస్తున్నాయి
- బౌద్ధసంగిటి 2019లో మంత్రి శ్రీనివాస్ గౌడ్

మనతెలంగాణ/హైదరాబాద్: ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రాజెక్టుగా నిర్మిస్తున్న బుద్ధవనం ప్రాజెక్టును ఫిబ్రవరిలో సిఎం కెసిఆర్ ప్రారంభించ నున్నారని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. హైదరాబాద్‌లో రెండురోజులపాటు బుద్ధవనం ప్రాజెక్టు, పర్యాటక అభివృద్ధి సంస్థ, తెలంగాణ వారసత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ బౌద్ధసంగిటి 2019ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జున సాగర్ హిల్ కాలనీ దగ్గర 274 ఎకరాల్లో నిర్మిస్తున్న బుద్ధవనం ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ప్రాజెక్టు పూర్తి అయితే అంతర్జాతీయంగా ప్రముఖ పర్యాటక ప్రాంతంగా గుర్తింపు లభించనుందని చెప్పారు. గౌతమ బుద్ధుని బోధనలు ప్రతి ఒక్కరూ తెలుసుకునే విధంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందన్నారు. గత ఆరు సంవత్సరాలుగా బుద్ధవనం ప్రాజెక్టును ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా బౌద్ధమతస్తులకు ఈ వనం రాజధానిగా బాసిల్లనుందనే ఆశాభావాన్ని మంత్రి శ్రీనివాస్ గౌడ్ వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేకంగా ఈ ప్రాజెక్టు రూపకల్పనపై దృష్టి సారించారని చెప్పారు. ఫిబ్రవరిలో బుద్ధవనం ప్రపంచ బుద్ధిస్టులకు అందుబాటులోకి రానుందన్నారు. ప్రాచీన వారసత్వ సంపదకు తెలంగాణ వేదికగా ఉందని ఆయన గుర్తు చేశారు. గౌతమబుద్ధుని సమాకాలీనంగా తెలంగాణలో బౌద్ధం వ్యాపించినట్లు ఆధారాలున్నాయన్నారు. బుద్ధుడు బోధించిన ధర్మ సూత్రాలు ప్రపంచ ప్రజలను ఎల్లవేళల ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ బుద్ధుని సమాకాలీనంగా తెలంగాణలో బౌద్ధం వ్యాపించిందనడానికి అనేక పురావస్తు సాక్ష్యాఆధారాలున్నాయన్నారు. తెలంగాణలో ఒకప్పుడు బౌద్ధమతం విరాజిల్లిందని గుర్తు చేశారు, బాదన్ కుర్తిలో బావరి మహర్షి బుద్ధుని సమకాలికంగా బౌద్ధాన్ని వ్యాపింపచేశారనే పురావస్తు ఆధారాలున్నాయని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలోను బుద్ధుడు బోధించిన శాంతి సూత్రాలు ప్రజలను ప్రభావితం చేశాయన్నారు. ప్రజల జీవనవిధానంలోను, వారసత్వ సంపద, సంస్కృతిలో బౌద్ధం నేటికి సజీవంగా ఉంటూ ప్రజల్లో శాంతిని ప్రబోధిస్తోందని ఆయన చెప్పారు. ఇదిలా ఉండగా క్రీస్తు పూర్వంలో బుద్ధునికి సమకాలికంగా తెలంగాణ ప్రాంతాల్లో బౌద్ధమతవ్యాప్తి చెందిందనడానికి అనేక పురావస్తు ఆధారాలతో ఏర్పాటు చేసిన ఛాయచిత్ర ప్రదర్శన సందర్శకులను ప్రభావితం చేస్తున్నాయి. బౌద్ధారామారాల చిత్రాలు, పురావస్తు తవ్వకాల్లో దొరిన ప్రాచీన ఆధారాలు ఇక్కడ కొలువుతీరాయి. తెలంగాణ ప్రాచీన సంస్కృతికి దర్పణంపడుతూ సమ్మేళనాన్ని బుద్ధవనం ప్రాజెక్టు ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి పలు దేశాలనుంచి ప్రతినిధులు హాజరయ్యారు. టిఎస్‌డిసి ఛైర్మన్ పన్నాల భూపతి రెడ్డి, పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి సి.పార్థసారథి, టిఎస్‌టిడిసి ఎండి మనోహర్ తదితరులుపాల్గొని తెలంగాణలో బౌద్ధ మతం అంశంపై సుధీర్ఘంగా ప్రసంగించారు.

రాబడి పెంపుపై ఆర్థిక శాఖ దృష్టి

- ఆర్థిక మాంద్యం నేపథ్యంలో మంత్రి హరీశ్‌రావుకు టాస్క్
- సిఎం ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు
- ప్రభుత్వ ఖాతాల్లో నిరుపయోగంగా ఉన్న నిధుల వివరాల సేకరణ

మన తెలంగాణ/హైదరాబాద్: ఆర్థిక మాంద్యం నేపథ్యంలో రాష్ట్ర ఆదాయం ఎలా పెంచుకోవాలనే దానిపై ఆర్థిక శాఖ దృష్టి సారించింది. సిఎం కెసిఆర్ ఆదేశాలకు అనుగుణంగా రాబడిని పెంచుకునే మార్గాలను అన్వేషిస్తోంది. ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావుకు ఇప్పుడు ఇదే ప్రధానమైన టాస్క్. జిఎస్‌టితో పాటు ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ వసూళ్లు తగ్గకుండా చూడటంతో పాటు జిల్లాల నుంచి మైన్స్, పంచాయతీ, విజిలెన్స్, కమర్షియల్ శాఖల పరిధిలో పన్నులను వందశాతం వసూలు చేయించాలని జిల్లా కలెక్టర్లకు ఆర్థిక శాఖ నుంచి ఆదేశాలు అందాయి. ముఖ్యంగా పన్ను ఎగవేతలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పెనాల్టీలు విధించి తప్పనిసరిగా వసూళ్ళు చేయాలని ఆదేశించారు. వాణిజ్య పన్నుల శాఖ మరింత సమర్థవంతంగా వ్యవహరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. నిబంధనలకు అనుగుణంగా ప్రతి వ్యాపారి నుంచి జిఎస్‌టి వసూలు చేయనున్నారు. అలాగే ప్రభుత్వ శాఖల వద్ద జిల్లాల్లో నిరుపయోగంగా ఉన్న నిధులపై కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. దీంతో జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న బ్యాంక్ ఖాతాలు, అందులో ఉన్న సొమ్ము వివరాలు సేకరించి జిల్లా కలెక్టర్‌లు వెంటనే అందజేయాలని ఆర్థిక శాఖ ఆదేశించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ నెలలోనే అతి తక్కువగా జిఎస్‌టి వసూళ్లు వచ్చాయి. కేవలం రూ.1186.26 కోట్లు మాత్రమే వచ్చినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇక ఆగస్టు నెలలో వచ్చిన జిఎస్‌టి వసూళ్లకు, సెప్టెంబర్ నెలలో వచ్చిన వాటికి మధ్య ఏకంగా రూ.2241.62 కోట్లు తేడా ఉండటం గమనార్హం. అక్టోబర్‌లో పండుగల నేపథ్యంలో జిఎస్‌టి వసూళ్ల కాస్త పర్వాలేదు అన్నట్లుగా వసూళ్లు ఉన్నాయని ఒక అధికారి తెలిపారు. అలాగే కేంద్రం నుంచి రావాల్సిన ఐజిఎస్‌టి నిధుల విడుదలకు ఒత్తిడి పెంచాలని మంత్రి హరీశ్‌రావు నిర్ణయించారు. అందులో భాగంగా ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి లేఖ కూడా రాశారు. తొలి ఆరు నెలల చివరి నాటికి పన్నుల ద్వారా వచ్చిన రాబడి రూ.37,594.20 కోట్లకు చేరింది. సెప్టెంబర్‌లో పన్నుల ద్వారా వచ్చిన రాబడి కేవలం రూ.4844.2 కోట్లు మాత్రమే. అదే ఆగస్టు నెలలో ఈ మొత్తం రూ.8065.85 కోట్లుగా ఉంది. 2018–19 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ నాటికి వచ్చిన పన్ను రాబడి మొత్తం రూ. 38,103 కోట్లు ఉండగా ఈసారి ఏకంగా రూ. 500 కోట్లు తగ్గింది. దీంతో ఆదాయం పెంపు మార్గాలను అన్వేషించడంతో పాటు ఉన్నవాటి నుంచి ఎలా రాబడి మొత్తాన్ని పెంచాలనే దానిపై అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

అయోధ్యలో భద్రత మరింత కట్టుదిట్టం

- బాబ్రీ కూల్చివేత వార్షికోత్సవానికి ముందస్తు జాగ్రత్తలు
- భద్రతా వలయంలో అయోధ్య జోన్లు
- చుట్టుపక్కల ప్రాంతాల్లో గట్టి నిఘా

అయోధ్య: డిసెంబర్ 6న బాబ్రీమసీదు కూల్చివేత వార్షికోత్సవం సందర్భంగా అయోధ్యలో భద్రతను పటిష్టం చేసినట్టు ఉన్నతస్థాయి అధికారి ఒకరు తెలిపారు. ఉన్నత భద్రతా ప్రాంతం 'రెడ్ జోన్' పరిధిలోకి వచ్చే రామజన్మభూమి చుట్టూ భద్రతను పెంచారు. అలాగే, ఇతర ముఖ్యమైన మతపరమైన ప్రదేశాల్లో నిఘా నీడలోకి వస్తాయని అయోధ్య డిఎం అనుజ్ ఝూ పిటిఐకి చెప్పారు. 'తీర్పు వచ్చేంతవరకు ఆలయ పట్టణం అం తటా, జిల్లాలోని ఇతర ప్రాంఆల్లో డేగ కన్ను నిఘా ఏర్పాటు చేశాం. బాబ్రీ మసీదు కూల్చివేత వార్షికోత్సవం పూర్తయ్యేవరకూ పటిష్టమైన భద్రత అలాగే ఉంటుంది' అని ఆయన చెప్పారు. 'డిసెంబర్ 6న శాంతి సామరస్యాల్ని కాపాడడం మేము ఎదుర్కోబోయే తదుపరి సవాల్. అయోధ్య ప్రజలు శాంతి ప్రేమికులు కనుక వారు అత్యంత పరిణతిని ప్రదర్శిస్తారన్న నమ్మకం నాకుంది' అని ఝా చెప్పారు.

నాలుగు జోన్లలో భద్రతా వలయం

అయోధ్యలో నాలుగు జోన్లలో భద్రతా వలయాన్ని ఏర్పా టు చేశారు. వివాదాస్పదమైన 2.77 ఎకరాల స్థలం రెడ్ జోన్ కిందికి వస్తుంది. పట్టణం అంతా ఎల్లో జోన్‌లోకి, అయోధ్య జిల్లా గ్రీన్ కిందికి, జిల్లాను ఆనుకొని ఉన్న ఇరుగు పొరుగు ప్రాంతాలు బ్లూ జోన్ కిందికి వస్తాయి. రెడ్ జోన్‌లో వీధులు, ఆ జోన్‌కు చేరే మార్గాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశారు. బాబ్రీ మసీదు, రామ మందిర స్థల వివాదంపై తీర్పు సందర్భంగా ఏర్పాటు చేసిన బారికేడ్లు డిసెంబర్ 6 వరకు అలాగే ఉంటాయని జిల్లా మేజిస్ట్రేట్ చెప్పారు. మతపరంగా సున్నితమైన అయోధ్యలోని వివాదాస్పద స్థలంపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వారం రోజుల తర్వాత – హనుమాన్ గార్హి, కనక్ భవన్, రామ్ కీ పైడి వంటి మతపరమైన స్థలాల్లోను, కొన్ని ముఖ్యమైన బహిరంగ ప్రదేశాల్లోనూ భద్రతా సిబ్బందిని నియమించారు. ఆలయంలో రాముడికి పూజలు చేసేందుకు వేలాదిమంది భక్తులు వస్తున్నా రామజన్మభూమి ప్రాంతంలో ఇప్పటికీ హై ఎలర్ట్ కొనసాగుతోంది. నవంబర్ 8న విధించిన 144వ సెక్షన్ డిసెంబర్ 28 వరకూ కొనసాగుతుంది. సుప్రీంకోర్టు తీర్పుపై అయోధ్య ప్రజలు శాంతియుతంగా, పరిణతితో స్పందించారని అయోధ్య జిల్లా మేజిస్ట్రేట్ ఝా కొనియాడారు.

వరంగల్ చిన్నారి హత్యాచారం నిందితుడు
ప్రవీణ్‌కు యావజ్జీవం
కింది కోర్టు తీర్పును మార్చిన హైకోర్టు

మన తెలంగాణ/ హైదరాబాద్ : వరంగల్ జిల్లా హనుమకొండ లో సంచలనం రేకెత్తించిన చిన్నారిపై అత్యాచారం హత్య కేసులో కోర్టు విధించిన ఉరిశిక్షను యావజ్జీవశిక్షగా మార్చుతూ తీర్పు చెప్పింది. ఆ దారుణానికి ఒడిగట్టిన నిందితులు ప్రవీణ్ అలియాస్ పవన్ జీవితాంతం అంటే శ్వాస ఉన్నంత కాలం జైల్లోనే ఉంచాలని తీర్పులో పేర్కొంది. చాలా అరుదైన కేసుల్లో మాత్రమే ఉరిశిక్ష విధించాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసిందని, ఇక్కడి కేసులో నిందితుడు సమాజానికి చెడు చేస్తాడని, ఆ అవకాశాలు ఉన్నాయని చెప్పడానికి ఆధారాలు లేవని పేర్కొంది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్ఎస్ చౌహాన్, న్యాయమూర్తి అభిషేక్ రెడ్డిలతో కూడిన డివిజన్ బెంచ్ఇటీవల తీర్పు ఇచ్చింది. ఉరిశిక్ష అమలులో ఉన్న దేశాలతో పాటు ఉరిశిక్ష అమలు లేని దేశాల్లో కూడా నేరాల శాతం ఒకే విధంగా ఉందని, ఉరి అమలు విషయంలో మన దేశంలో కూడా మేధావులు సైతం పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారని ధర్మాసనం గుర్తు చేసింది. ఇక్కడి కేసులో నిందితుడు ప్రవీణ్ 9 నెలల బాలికను హత్య చేయాలని పథకం రచించలేదని, ఈమేరకు ఆధారాలు కూడా లేవని గుర్తు చేసింది. అతని గత చరిత్ర చూస్తే చిన్న దొంగతనాలు చేసినట్టుగానే ఉందని, అతని వల్ల సమాజానికి దారుణమైన నష్టం జరుగుతుందని చెప్పడానికి ఆధారాలు కూడా లేవని, అందుకే ఉరిశిక్షను జీవిత కాలపు జైలు శిక్షగా తగ్గిస్తున్నామని డివిజన్ బెంచ్ తీర్పులో పేర్కొంది.

స్వప్రయోజనాల కోసమే వారి మీడియా

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

న్యూఢిల్లీ: రాజకీయ పార్టీలు, వ్యాపార సంస్థలు స్వప్రయోజనాల్ని సాధించుకోడానికి సొంతంగా వార్తాపత్రికలు నెలకొల్పుతున్నాయని, జర్నలిజం విలువలతో రాజీపడుతున్నాయని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు శనివారం చెప్పారు. ఈమధ్య నకిలీ వార్తలు ఎక్కువ కావడంపై మాట్లాడుతూ ఆయన – జర్నలిజానికి ప్రవర్తనా నియమావళిని రూపొందించేందుకు మీడియా సంస్థలు ముందుకు రావలసిన సమయం ఆసన్నమైందన్నారు. జాతీయ పత్రికా దినాన్ని పాటించేందుకు,జర్నలిజంలో ప్రతి భను చాటుకున్నవారికి జాతీయ అవార్డులు ఇచ్చేందుకు ప్రెస్ కౌన్సి ల్ ఆఫ్ ఇండియా శనివారం ఏర్పా టు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సమాచార ప్రసారాల మంత్రి ప్రకాష్ జవదేకర్ కూడా హాజరయ్యారు. స్వప్రయోజనాలకోసం వ్యాపార సంస్థలు, రాజకీయ పార్టీలు సైతం వార్తాపత్రికల్ని, టీవీ ఛానళ్లను ప్రారంభిస్తుండడంతో జర్నలిజం విలువలు నాశనమవుతున్నాయని, ఇది అవాంఛనీయమైన పోకడ అని ఉపరాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. సంచలన విషయాల్ని తెలిపే సమయంలో జాగ్రత్తగా ఉండాలని కూడా వెంకయ్యనాయుడు విజ్ఞప్తి చేశారు. నగదు చెల్లింపు వార్తల కన్నా తప్పుడు వార్తలు చాలా సంక్షోభాన్ని సృష్టిస్తాయని కేంద్రమంత్రి జవదేకర్ చెప్పారు. మీడియా తనకున్న స్వేచ్ఛను అర్థం చేసుకుని వ్యవహరించాలని కోరారు.

శ్రీలంకలో ఓటర్ల బస్సులపై కాల్పులు
అధ్యక్ష ఎన్నికల పోలింగ్‌కు ముందు సంఘటన

కొలంబో: శ్రీలంక అధ్యక్ష ఎన్నికల సందర్భంగా మైనారిటీ ముస్లిం ఓటర్లను తీసుకెడుతున్న బస్సులపై శనివారం కొందరు దుండగులు తుపాకులతో కాల్పులు జరిపారు. అధ్యక్ష పదవికి పోలింగ్ జరగడానికి కొద్ది గంటల ముందు జరిగిన ఈ సంఘటనలో ఎవరైనా మరణించినట్టు సమాచారం లేదని పోలీసులు తెలిపారు. అయితే దాడికి పాల్పడినవారు బస్సు టైర్లలో గాలి తీసేశారని, దాదాపు 100కు పైగా వాహనాల్ని దారి మళ్లించేందుకు రోడ్డుపై అడ్డంకులు పెట్టారని ఓ పోలీస్ అధికారి చెప్పారు. 'తుపాకులున్న కొందరు కాల్పులు ప్రారంభించి రాళ్లు విసిరారు. కనీసం రెండు బస్సులపై దాడి జరిగింది. అయితే ఎవరైనా మరణించినట్టు వార్తలు రాలేదు' అని కొలంబో ఉత్తర దిశలో 240 కిలోమీటర్ల దూరంలో ఉన్న తంతిరిమాలేలో ఒక పోలీస్ అధికారి తెలిపారు. తీర ప్రాంత పట్టణం పుట్టలం నుంచి ముస్లిం ఓటర్లు పొరుగుజిల్లా మన్నార్‌లో ఓటు వేసేందుకు వెడుతున్నారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే పోలీస్ దళాలు ఆ ప్రాంతానికి వెళ్లి రోడ్డుపై అడ్డంకుల్ని తొలగించి, ప్రయాణికులు ఓటు వేయడానికి వీలుగా వారికి కాన్వాయ్‌కు ఎస్కార్ట్‌గా వెళ్లారు.

హాంకాంగ్‌లో మొదటిసారి చైనా దళాలు

బీజింగ్ : గత 5 నెలలుగా హాంకాంగ్‌లో కొనసాగుతున్న ఆందోళనలను అడ్డుకోడానికి చైనా మొట్టమొదటి సారి తన బలగాలను రంగం లోకి దింపింది. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పిఎల్‌వి) దళాలు ప్రపంచంలోనే భారీ మిలిటరీగా పేరు పొందాయి. ఈ దళాలను చైనా మోహరింప చేసింది. కౌలూన్ గ్యారిసన్ నుంచి దళాలు కవాతు చేస్తూ రోడ్లపై అడ్డంకులను తొలగించారు. ఏడాది కాలంలో పిఎల్‌వి స్థానిక గ్యారిసన్ దళాలు ప్రజా రవాణా సంబంధాల పనిలో నియామకం కావడం మొదటి సారి. ఆకుపచ్చ షర్టులు, నలుపు షార్టులు ధరించి ఎరుపు బకెట్లను మోసకుంటూ బాప్టిస్టు యూనివర్శిటీ క్యాంపస్ సమీపాన రెన్‌ఫ్రూ రోడ్డుపై ఉన్న అడ్డంకులను సాయంత్రం 4 గంటలకు తొలగించారు.

జమిలిపై ఒకే మాట అవసరం

సిఇసి సునీల్ అరోరా

అహ్మదాబాద్ : ఒక దేశం ఒకే ఎన్నికలకు పార్టీల మధ్య ఏకాభిప్రాయం అవసరం అని ప్రధాన ఎన్నికల కమిషనర్ సునీల్ అరోరా చెప్పారు. ఇక్కడ నిర్మా యూనివర్శిటీలో ఒక కార్యక్రమంలో శనివారం సిఇసి ప్రసంగించారు. ఏకకాల ఎన్నికలు లేదా జమిలీ ప్రక్రియ అనుకున్నంత తేలిక కాదని, ఇది ఇప్పటికిప్పుడు జరిగే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు కూర్చొని, ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంది. తరువాత ఈ ఎన్నికలకు సంబంధించి అవసరమైన చట్టాన్ని తీసుకురావాలి అని తేల్చిచెప్పారు. అయితే జమిలీ ఎన్నికల ప్రక్రియ గురించి ఎన్నికల సంఘం ప్రత్యేకించి చొరవ తీసుకోవడం జరగదని, ముందుగా రాజకీయ పార్టీల నుంచి సరైన ప్రతిపాదన నిర్ణయం వెలువడాల్సి ఉందని అరోరా తెలిపారు. అయితే ఇటువంటి ఏకకాల ఎన్నికల ప్రక్రియ ఉండటం మంచిదే అని ఎన్నికల సంఘం తమ అభిప్రాయం వ్యక్తం చేయగల్గుతుందని చెప్పారు. తాము చెప్పేది జమిలీకి సంబంధించిన అధికారిక ప్రకటన కాదని, జమిలీకి సూత్రప్రాయంగా ఎన్నికల సంఘం ఆమోదం ఉందని తెలియచేస్తున్నామని వివరించారు. అసెంబ్లీలు, లోక్‌సభకు వేర్వేరు దశలలో ఎన్నికలతో వివిధ క్లిష్టతలు ఉంటాయని, ఏకకాల ఎన్నికలతో ఎన్నికల సంఘానికి సౌలభ్యం ఏర్పడటంతో పాటు, ప్రభుత్వ నిర్వహణలో సమగ్రత ఉంటుందని ఎన్నికల సంఘం చెపుతూ వస్తోంది. అయితే జమిలీ దిశలో ఏ నిర్ణయం అయినా రాజకీయపార్టీల ఏకాభిప్రాయంతోనే సాధ్యం అవుతుందన్నారు. ఇవిఎంలు వీలులేనివని, వీటి పనితీరుపై అనవసర ఆరోపణలు అనుచితమని స్పష్టం చేశారు.